ప్రజల మాట ప్రగతి బాట

మల్కాజిగిరి నియోజకవర్గం



యాప్రాల్‌లో ఇంటింటికి మ్యానిఫెస్టోను పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సతీమణి మర్రి మమతా రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి ఆగిపోతుంది..

## కేసీఆర్ పాలనలోనే అద్భుత అభివృద్ధి

## బీఆర్ఎస్ అభ్యర్థి సతీమణి మర్రి మమతారెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 16: ప్రజలందరూ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లేనని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ కార్పొరేటర్ మీన, కటికనేని శ్రీదేవి హన్మంతరావు, ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డితో కలిసితో కలిసి యాప్రాల్, జేజేనగర్, సంతోషికాలనీ, బ్యాంకుకాలనీలో ఇంటింటికి మ్యానిఫెస్టోలను పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మర్రి మమతారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ప్రజా సమస్యలను విస్మరించి ప్రజలను మోసం చేసే పార్టీలను గెలిపించవద్దని అన్నారు. హ్యాట్రిక్ విజయం అనంతరం అధికారంలోకి రాగానే దశలవారీగా సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో చీకట్లే మిగులుతాయని ,పథకాలు బంద్ అవుతాయన్నా రు. అభివృద్ధి కావాలా..వినాశనం కావాలా ప్రజలే తేల్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రిని గెలిస్తే భవిష్యత్తులో మర్న్ని అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రచారంలో ఏ కాలనీ, ఏ డివిజన్‌కు వెళ్లినా భారీ స్పందన వస్తుందన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు.



బ్యాంకుకాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు , తదితరులు



చంద్రగిరికాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు తులసీ సురేశ్



సంతోషికాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



అల్వాల్ సర్కిల్‌లో బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్





మౌలాలి డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని మైనారిటీ నాయకులు, మహిళలను కోరుతున్న మర్రి మమతారెడ్డి

# ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

## ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్.. అల్వాల్, మల్కాజిగిరి డివిజన్‌లలో ప్రచారం ముమ్మరం

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 16: ప్రజల సంక్షేమ కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. గురువారం అల్వాల్, మల్కాజిగిరి డివిజన్‌లలో ఆయన పార్టీ నేతలతో కలిసి పాదయాత్ర చేపట్టి.. ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల ఫలాలు అందరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్‌లు అందజేస్తున్నామని, విడతలవారీగా రూ.5వేల పెన్షన్‌లు అందజేస్తామని అన్నారు. సన్న బియ్యం, రూ.400గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తామని అన్నారు. మ్యానిపెస్టోలోని అన్ని హామీలను అమలు పరుస్తామని అన్నా రు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరా రు. ఈ కార్యక్రమంలో మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, సురేష్ యాదవ్, ఉపేందర్‌రెడ్డి, అమీనుద్దీన్, జేఏసీ వెంకన్న, అనిల్‌కిశోర్, పుదారి రాజేష్‌కన్న, చికెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, మోసిన్, వీణ, అమృత,అరుంధతి,తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి



మౌలాలిలోని దర్గాలో ప్రార్థనలు నిర్వహించిన మర్రి లక్ష్మణ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి



వెంకటాపురం డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్

# జోరుగా ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారం..



ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం యాప్రాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మమతారెడ్డి



నేరేడ్‌మెట్ డివిజన్ శక్తినగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు



నేరేడ్‌మెట్ యాప్రాల్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మీన

# నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

నేరేడ్‌మెట్, నవంబర్ 16: మల్కాజిగిరి వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మోగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టెక్‌మహేంద్ర, జెన్‌ప్యాక్ట్, బీపీఓసీ , హెచ్‌ఆర్‌హెచ్ నెక్స్ తదితర సంస్థలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో కళాశాలలో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9949055604, 9161363897 నంబర్లను సంప్రదించాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ శైలజ కోరారు.

# టీమ్‌ఇండియాకు అభినందనలు

## బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరేడ్‌మెట్, నవంబర్ 16: ప్రపంచ కప్‌లో టీంఇండియా అద్భుత ప్రదర్శన కనబరచడం సంతోషకరంగా ఉందని మల్కాజి గిరి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. వన్డేలో 50 సెంచరీలు చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచిన విరాట్ కోహ్లి, అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో షమీ మ్యాచ్‌లో హైలెట్‌గా నిలబడడం, శ్రేయస్ అయ్యర్ సెంచరీతో దడదడలాడించిన తీరును అభినందించారు. ఓవరాల్‌గా టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ ఫైనల్‌కు చేరడం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అని అన్నారు. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో గెలిచి భారత్ తన సత్తాచాటాలని, బెస్ట్ విషెష్ టీమ్‌ఇండియా అని అన్నారు.